క్లుప్తంగా

'మన్ కీ బాత్' అద్భుతం



వెంకటాపురం(ఎం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన మన్ కీ బాత్ అద్భుతమని, దేశ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమమని బీజేపీ మండల అధ్యక్షుడు జవహర్‌లాల్ అన్నారు. ఆదివారం మండలంలోని నల్లగుంటలో స్థానికులతో కలిసి మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం జవహర్‌లాల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 100 కోట్ల శ్రోతలకు చేరువై రికార్డు సృష్టించిందన్నారు. 21 కోట్ల మంది ఈ కార్యక్రమాన్ని వీక్షించగా, 41 కోట్ల మంది అప్పుడప్పుడు వీక్షించారని ప్రసార భారతి సీఈఓ గౌరవ ద్వివేది, ఐఐఎం రోహతక్ డైరెక్టర్ దీరజ్ పి.శర్మ వెల్లడించారని తెలిపారు.

పిండిగిర్ని అందజేత

కాటారం : మండలంలోని అంకుషాపూర్‌కు చెందిన కొమురయ్య అనే రైతు కొంత కాలం క్రితం అప్పుల బాధతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల జీవనోపాధి కోసం రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ సాకారంతో స్వరాజ్య వేదిక సభ్యులు పిండిగిర్నిని ఆదివారం అందజేశారు. కుటుంబ సభ్యుల చేతుల మీదుగా స్వరాజ్య వేదిక సభ్యులు ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ సమ్మయ్య, కోకన్వీనర్ సంజీవ్, నాయకులు అయిలి రాజబాబు, వార్డు సభ్యుడు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు కాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 17న పరకాల పట్టణానికి చెందిన శెట్టి శివకుమార్(28) అనే వ్యక్తి చిట్యాల మండల కేంద్రానికి చెందిన సమీప బంధువు అంత్యక్రియల్లో పాల్గొని తిరిగి తన ద్విచక్ర వాహనంపై పరకాల వెళ్తున్నాడు. ఈ క్రమంలో రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన నాగపూరి బాపు ట్రాక్టర్‌తో ఢీ కొట్టగా తీవ్ర గాయాలపాలైయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి భార్య శెట్టి సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు

మల్హర్: ఎల్‌టీజీ మైసూర్ గ్రీన్స్ బెంగుళూరు వారి సౌజన్యంతో నాఫెడ్ వారి ఆధ్వర్యంలో మండలంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఏర్పాటు చేసినట్లు ఎల్‌టీజీ మైసూర్ గ్రీన్స్ తెలంగాణ కోర్డినేటర్ లింగమూర్తి, మండల ఉద్యానవనశాఖ అధికారి రమేష్ తెలిపారు. మండలంలోని వల్లెకుంట, చిన్నతూండ్ల గ్రామాల్లో ఆదివారం రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వం తీసుకున్న రైతులకు అన్ని గ్రామాల్లో ఉత్పాదకతను పెంచడానికి తాజా శాస్త్రీయ పురోగతులు, సాంకేతిక సాధనల, పంటల విధానం తదితర వాటిపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 315 మంది సభ్యత్వం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈఓ స్వామి, ఎండీ బొమ్మ బాపు, డైరెక్టర్ లింగరావు, రైతులు పాల్గొన్నారు.

దుమ్ము లేస్తోంది!



ఎగిసిపడుతున్న దుమ్ము



కంకర వేసి వదిలేసిన రోడ్డు

- కంకరరోడ్డుతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఏటూరునాగారం: ఏటూరునాగారం నుంచి తుపాకులగూడెం వెళ్లే రోడ్డు కంకరతేలి అధ్వానంగా మారింది. రోడ్ల భవనాల శాఖ ద్వారా చేపట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులు ఎక్కడివి అక్కడే ఆగిపోయాయి. రోడ్డు విస్తరణ పనుల కోసం రోడ్డుపై ఉన్న బీటీని తొలగించి కంకరపోసి వదిలేశారు. ఇలా ఏడాది అవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఏటూరునాగారం ఐటీడీఏ క్రాస్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఉన్న 4 కిలోమీటర్ల రోడ్డును తవ్వి ఒదిలేశారు. రోడ్డు విస్తరణ పనులు దక్కించుకున్న గుత్తేదారుడు నిర్లక్ష్యం, ఆర్‌అండ్‌బీ అధికారుల అలసత్వం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు వెంట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు. ముందు వాహనం వెళితే ఎగిసిపడే దుమ్ముకు వెనుక వచ్చే వాహనం, మనుషులు కనపడే పరిస్థితి లేకుండా పోయింది. కంకర కుచ్చుకొని వాహనాల టైర్లు సైతం పక్చర్లు అవుతున్నాయని గిరిజన గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డు వెంట సుమారు 14 గ్రామాల ప్రజలు ప్రయాణిస్తారు. ఆర్‌అండ్‌బీ డీఈఈ, ఏఈఈల నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని, కాంట్రాక్టరు పట్టింపులేని తనం గిరిజన గ్రామాల ప్రజలకు శాపంగా మారింది. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేపించాలని ప్రజలు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మంగపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు పచ్చా శేషగిరిరావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మంగపేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, రైతులు కృష్ణ, సత్యనారాయణ, యాదగిరి, రాంబాబు, పద్మారావు, అయూబ్, రామకృష్ణ, నాగరాజు, సెంటర్ ఇన్‌చార్జి చంద్రం, గోపాల్, చంద్రశేఖర్ ఎఫ్ఎస్‌సీఎస్ కార్యాలయ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'చేయూత' కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న రవికుమార్

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని జగదాంబా సెంటర్‌లో ఆదివారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకుడు చిడెం రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేయాలని అన్నారు. సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, సాయి తేజా, అరుణ్ కుమార్, రంజిత్, నాని తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సన్మానించారు. గతంలోని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. పాత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు రాంప్రసాద్, హన్మంతరెడ్డి, బద్దం సుదర్శన్‌రెడ్డి, లకోష్మరెడ్డి, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. చదువుకునే రోజుల్లో క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్‌లో ఎదుగుతారని అన్నారు. ప్రతీ విద్యార్థి పాఠశాలకు, కన్నతల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు గాడిచర్ల రాజశేఖర్, డాక్టర్ నరేష్, దడిగల మహేందర్, గద్దం మహేష్, మంతెన బ్రహ్మం, రాజు, చందర్, జనార్దన్, కిరణ్, సుమన్, బూర సునీల్, లక్ష్మణస్వామి, సత్యానారాయణ, సుమన్, సతీష్, క్రాంతి పాల్గొన్నారు.

వాసవీమాతకు ప్రత్యేక పూజలు



ఏటూరునాగారం: వేడుకల్లో ఆర్యవైశ్యులు



వెంకటాపురం(కె)లో..



మంగపేట: సీఐ రాజును సన్మానిస్తున్న నాయకులు



మంగపేట: జయంతి ఉత్సవాల్లో ఆర్యవైశ్యులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి ఉత్సవాలు ఆదివారం ఆలయ ప్రాంగణంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి పూజా కార్యక్రమాలు, సహస్ర కుంకుమార్చనలు, ఒడిబియ్యం అమ్మవారికి సమర్పించారు. అర్చకుడు ఎల్లాప్రగడ రాధాకృష్ణ అమ్మవారి పూజ కార్యక్రమం నిర్వహించారు. కుంకుమపూజలో 60 మంది దంపతులు, కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాల ఆర్యవైశ్య కుటుంబాలు హాజరయ్యాయి. రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బచ్చు సతీశ్, సెక్రటరీ గంజి రమేష్, ఉపాధ్యక్షుడు, కోశాధికారి గుంత రమేష్, బోలుసాని గౌరీ శంకర్, బచ్చు సత్యనారాయణ, గంజిస్వామి, సాంబశివరావు, దుర్గేష్, ప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె) మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విఘ్నేశ్వర పూజా, అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పూరి కృష్ణయ్య, కలకోట సంతోష్, వేల్పూరి లక్ష్మీనారాయణ, రాజేష్, మడుగూరి సత్యనారాయణ, రవి, తదితరులు ఉన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురం రామాలయంలో మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు శిద్ధంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఉదయం 10 గంటల నుంచి రామాలయ ఆలయ ప్రాంగణంలో ఆలయలో కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏటూరునాగారం సీఐ రాజును ఆ సంఘ నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిదధంశెట్టి లక్ష్మణ్‌రావు, వైకుంఠం, కార్యదర్శి కనకారావు, కోశాధికారి పడమటింటి సత్యనారాయణ, నేరెళ్ళ బత్కయ్య, శ్రీనివాస్, సత్యం, నర్సయ్య, నాగరాజు, శ్రీనివాస్, ఆనందం, కృష్ణమూర్తి, గుండా రమేష్, చిత్తపూరి శ్రీనివాస్, గుండా సత్యనారాయణ, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలపై చర్య తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

మహదేవపూర్: దళితబంధు పథకంలో ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతున్నారని స్వయంగా సీఎం కేసీఆర్ అనడం ఆశ్చర్యంగా ఉందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కన్వీనర్లు సురేష్, నాగరాజు అన్నారు. అవినీతిపై చర్యలు తీసుకోవాలని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతం చేసి దళితులకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకులు దుర్గయ్య, మల్లేష్, రవితేజ, మహదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల కుమార్, అంబాల వెంకటేష్, లింగాల నిఖిల్, కొయ్యల శ్రీను, చెన్నూరు మధుకర్, కొయ్యల మహేష్, శ్రీకాంత్, కొయ్యల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు



సభకు బయలుదేరిన నాయకులు

భూపాలపల్లి రూరల్: విశారధన్ మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ హైదరాబాద్‌లో నిర్వహించగా ఈ సభకు ఆదివారం జిల్లానుంచి దళిత్ శక్తి ప్రోగ్రాం(డీఎస్పీ) నాయకులు తరలివెళ్లారు. నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించి సభకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవీందర్, నాయకులు పుల్ల అశోక్, హరీష్, ప్రవీణ్, ఓంకార్, రాజకుమార్, రంజిత్, సంపత్, మోహన్ బాబు, అశోక్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులతో నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు బందెల సత్తమ్మ ఆధ్వర్యంలో మహిళ గ్రామశాఖ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా గాడిచర్ల మహేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా భీం రాజేశ్వరి, ప్రధానకార్యర్శిగా చకినరాపు శశికళ, కోశాధికారిగా తొంబర్ల పద్మ, సహాయకార్యదర్శిగా చకినరాపు అంకమ్మ, కార్యదర్శిగా గుగ్గురి యశోదలతో పాటు కార్యవర్గ సభ్యులను నియామించారు. కాంగ్రెస్ మహిళ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, జెడ్పీటీసీ అరుణ, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజబాపుల సమక్షంలో ఎన్నుకున్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ వేణుచందర్, ఎస్సై శ్రీధర్

మొగుళ్లపల్లి: సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వలన గ్రామాల్లో నేరాలను నియత్రించవచ్చని చిట్యాల సీఐ వేణుచందర్ అన్నారు. ఆదివారం మండలంలోని మేదరమెట్ల గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను సీఐ వేణుచందర్, ఎస్సై శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు. గ్రామాల్లో దొంగతనాలు, దోపిడీలు పోకిరీల ఆటలు సాగవన్నారు. నేరం చేసిన వారిని సులభంగా గుర్తించేందుకు దోహదపడుతాయన్నారు. నిందితులు నిఘానేత్రం నుంచి తప్పించుకోలేరని ఒక్కో కెమెర వంద మంది పోలీసులతో సమానం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, స్థానిక సర్పంచ్ కోనుకటి అరవింద్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

నాయకుల హర్షం

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ పేరు పెట్టడంపై ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బండ మోహన్, కోశాధికారి కడప రవి, ముఖ్య సలహాదారులు ఆకుదారి సత్యనారాయణ ఉన్నారు.

బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం



ఆరాధన మహోత్సవంలో విశ్వ బ్రాహ్మణులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రంగయ్యపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాన్ని ఆదివారం విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుంచి డప్పుచప్పుళ్లతో నీళ్లను పోచమ్మ దేవాలయం, హనుమాన్, భూలక్ష్మికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పున్నం లక్ష్మీరవి దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దగ్గు సంధ్యవెంకన్న, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు భిక్షపతి, విష్ణుమూర్తి, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, సమ్మయ్య, బాపు, బ్రహ్మచారి, రామ్మూర్తి, రమేష్, దేవేందర్, రాజేష్, రవి, రాజయ్య, విగ్నీ, లింగమూర్తి, భార్గవ్, సూర్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అటవీ గ్రామాల్లో ముమ్మర తనిఖీలు



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



వాహనదారుడితో మాట్లాడుతున్న సీఐ రంజిత్‌రావు

మహాముత్తారం: కొంతకాలంగా ప్రశాంతగా ఉన్న తూర్పు డివిజన్‌లో అలజడి లేపేందుకు మావోలు ప్రయత్నిస్తున్నట్లు పోలీసు నిఘావర్గాలు గుర్తించాయి. వారిని పోలీసులు అడ్డుకునేందుకు ప్రణళికలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కాటారం, మహదేవపూర్, పలిమెల మండలాల్లో రెండు రోజులుగా ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఆదివారం మండలంలోని అటవీ గ్రామాలైన కనుకునూర్, రెడ్డిపల్లి, సింగంపల్లి, యత్నారం, పెగడపల్లి ,నిమ్మగూడెం అటవీ గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. కనుకునూర్, రెడ్డిపల్లి గ్రామాల్లో ప్రజలతో మమేకమై యువకులకు,గ్రామస్తులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రదాన కూడలీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచారు. గ్రామాల్లోకి మావోయిస్టులు వస్తే సహకరించొద్దని సూచించారు. కనుకునూర్ పెగడపల్లి ప్రదాన రహదారిలో వాహనాలను తనిఖీ చేసి అనుమానితులతో మాట్లాడి వదిలేశారు. వాహన దారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్‌పోలీసులు ఉన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

యువత చెడువ్యసనాలకు బానిస కావొద్దని ఎస్సై సుధాకర్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం మండలంలోని కనుకునూర్ గ్రామంలో యువకులతో మాట్లాడారు. యువత గుట్కా,అంబార్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదే విధంగా అటవీ ప్రాంతంలో ఎవరైన వన్యప్రానుల వేటకోసం ఉచ్చులు పెడితే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైన గుడుంబా అమ్మినా తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనుమానిత వ్యక్తులు వస్తే సహరించొద్దని సూచించారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

వెంకటాపురం(కె): జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకుడు సంజీవరావు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె ఆదివారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, జనార్ధన్, కృష్ణారావు, సురేష్, హేమంత్ కుమార్, జీవన జ్యోతి, మౌనిక తదితరులు ఉన్నారు.